తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
28 నవంబర్ 2025
పేజీలు : 08

# 'గెలుపు' గుర్రాలపై పార్టీల ఫోకస్..






- ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రధాన పార్టీలు
- ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్యే పోటీ
- ఉనికి కోసం బీజేపీ పాట్లు
- అధికార పార్టీ వైపు ఆశావాహుల చూపు
- మొదలైన మొదటి విడత నామినేషన్ల పర్వం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** : స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీల కసరత్తు కొనసాగుతోంది. సర్పంచ్? ఎలక్షన్లలో గెలుపు గుర్రాలను ఎంపిక చేయడంపై ముఖ్య నేతలు దృష్టిపెట్టారు. పార్టీ హైకమాండ్? నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం క్యాండిడేట్ల సెలక్షన్? ప్రాసెస్? జరుగుతోంది. ప్రధానంగా అధికార కాంగ్రెస్? పార్టీ ఈ ఎన్నికలపై ఫోకస్? పెట్టింది. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక ఉండాలని భావిస్తోంది. కాంగ్రెస్? లో ప్రతి సర్పంచ్? స్థానానికి ముఖ్యమైన వారిని చూసి, అందులో అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. స్థానిక మండల నాయకులు చర్చించుకొని నియోజకవర్గ ఎమ్మెల్యేకు ప్రతిపాదిస్తే, వారిలో లోకల్? సర్వే ఆధారంగా ఎంపిక చేయనున్నారు. సర్పంచ్? ఎన్నికలు పార్టీ సింబల్ లేకుండానే జరుగుతాయి. ఇండిపెండెంట్ గుర్తులతోనే అయినా, పార్టీ బలపరిచిన అభ్యర్థి కీలకం కావడంతో అందుకు తగిన విధంగా కసరత్తు చేస్తున్నారు. ఈ ఎన్నికలను ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్యే పోటీ ఉండనుంది. ఈ మేరకు ఆయా పార్టీలు వ్యూహాలు పన్నేందుకు రంగంలోకి దిగాయి. అశావాహులు మాత్రం అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలోకి దిగితేనే గెలుపు సునాయాసంగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు.

**బలమైన అభ్యర్థుల కోసం కసరత్తు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అన్ని సర్పంచ్ స్థానాల్లో బలమైన అభ్యర్థుల కోసం ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్? కసరత్తు చేస్తున్నాయి. ఎలాగైనా మెజారిటీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుని క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని ఆయా పార్టీలు ఫోకస్ పెట్టాయి. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్? అభ్యర్థుల మధ్యే పోటీ ఉండనుంది. బీజేపీ ప్రభావం నామమాత్రంగానే ఉండనుంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల తర్వాత జిల్లాలో బీఆర్ఎస్? బలహీనపడింది. లోక్ సభ మిగతా 2లో..

# అన్నా నమస్తే... జరంత నాకెళ్లి సూడు...

- ఎక్కడ చుసిన ఇదే తంతు
- పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆశావాహుల అభ్యర్థన



**బెల్లంపల్లి, నవంబర్ 27, (జనంసాక్షి) :** అన్న నమస్తే జరంత నాకెళ్లి సూడు అనే పలకరింపులు పల్లెల్లో ఎక్కువయ్యాయి. సర్పంచ్ గా పోటీ చేసే ఆశావాహులు కనపడ్డ ప్రతి ఒక్కరిని అభ్యర్థిస్తున్నారు. పల్లెల్లో ఎన్నికల ఫీవర్ పట్టుకుంది. ఎక్కడ చూసిన ఎవరు పోటీ చేస్తున్నారు. ఎవరెవరు ఎంత ఎంత ఖర్చు పెడుతారో అని ఓటర్లు అంచనా వేస్తున్నారు. ఇప్పటి నుంచే ఆశావాహ అభ్యర్థులు ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఎక్కడ ప్లస్ ఉంది. ఎక్కడ మైనస్ ఉంది. మైనస్ ఉన్నకాడ ఎలాంటి ప్రయత్నాలు చేయాలో లెక్కలు వేసుకుంటున్నారు. అన్ని లెక్కలు వేసుకున్నప్పటికి చివరకు డబ్బుల పంపిణీ చేయనిదే ఓటర్లు కనీసం ఓటు వేయడానికి పోలింగ్ బూత్ వరకు కూడా రావడం లేదు. మాకెవరు పైసలు ఇవ్వలేదు. మేమెందుకు వచ్చి ఓటేయాలని ప్రశ్నిస్తున్నారు. జనరల్ రిజర్వేషన్ వచ్చిన చోట అభ్యర్థుల పరిస్థితి మరీ ఘోరం. పోటీలో ఉన్న అందరు అభ్యర్థులు పైసలిస్తేనే ఓటేయడానికి వస్తాం అంటున్నారు. మరి కొన్నిచోట్ల తమ్మి నేను సర్పంచ్ గా పోటీ చేద్దాం అనుకుంటున్న చెప్పు నీ మద్దతు కావాలి అంటూ ఇల్లిళ్లు తిరిగి మద్దతు కూడగట్టు కుంటున్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో నామినేషన్ల ప్రక్రియ మొదలు కాకముందే పల్లెల్లో ఎన్నికల హీట్ పెరిగింది. ముమ్ముందు మరిన్ని చిత్రాలు చూడాల్సి వస్తుందో వేచి చూడాల్సిందే.

# ధాన్యం కొనుగోలులో జాప్యం చేయొద్దు

- ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 27 (జనంసాక్షి) :** కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలులో జాప్యం చేయవద్దని అధికారులు నిర్వాహకులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న ధాన్యాన్ని పరిశీలించి ఎన్ని క్వింటాలో దాన్యం ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఎన్ని రోజులు అవుతుంది, ఎంత ధాన్యాన్ని కొనుగోలు చేశారు, ఈరోజు ఎంత ధాన్యాన్ని కాంటాలు వేశారు, ఎన్ని టోకెన్లు ఇచ్చారు, రోజుకు మిల్లులకు ఎంత ధాన్యం వెళ్తుంది, రైతుల వివరాలను ట్యాబ్ లో ఎందుకు నమోదు చేయడం లేదని అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతుల కోసం టెంట్, తాగునీరు సదుపాయాలు కల్పించాలి కదా ఎందుకు కలిపించలేదని నిర్వాహకులను కలెక్టర్ ప్రశ్నించారు. ఆరు రోజుల నుండి ట్యాబ్ పనిచేయకపోతే ఎందుకు బాగు చేయించలేదని కలెక్టర్ అడిగారు. రైతులకు డబ్బులు ఖాతాలో పడాలంటే ట్యాబ్ ఎంట్రీ చేయాలి. ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇన్ని రోజుల నుండి ట్యాబ్ ఎంట్రీ చేయకపోతే రైతులు ఎందుకు అడగడం లేదని అక్కడే ఉన్న పలువురు రైతులను కలెక్టర్ అడిగారు. అక్కడే ఉన్న రైతుల వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు, ట్యాబ్ ఎంట్రీ చేయడంలో జరిగిన నిర్లక్ష్యంపై ఏపీఎం, కొనుగోలు కేంద్రం ఇన్చార్జికి షోకాజ్ నోటీస్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ ప్రవీన్ కుమార్, ఎంపీడీవో ఫణి చంద్ర, ఏపీఎం వేణు, తదితరులతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల పరిశీలకులు అయేషా మస్రత్ ఖానం



**నిర్మల్ రూరల్, నవంబర్ 27 (జనం సాక్షి) :** గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం అధికారులను ఆదేశించారు.గురువారం లక్ష్మణచందా మండలంలోని వడ్యాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలోని పంచాయితీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఎన్నికల పరిశీలకులు,జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా పరిశీలకులు,కలెక్టర్ ఇక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు.పరిశీలకులు మాట్లాడుతూ హెల్ప్ డెస్క్ లో సిబ్బంది అందుబాటులో ఉంటూ, అభ్యర్థులకు సమాచారం ఇవ్వడంలో సహాయపడాలని, అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి అన్ని రకముల ఫారములను తగినన్ని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. రోజువారీగా నామినేషన్లకు సంబంధించి వివరాలన్నింటినీ తమకు అందజేయాలని తెలిపారు.ప్రతిరోజు దాఖలు అయిన నామినేషన్ల పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని తెలిపారు.నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిషోర్ కుమార్,డిపిఓ శ్రీనివాస్, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్,ఎన్నికల అధికారులు, సిబ్బంది, ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 'గెలుపు' గుర్రాలపై పార్టీల ఫోకస్..

ఎన్నికల్లో ఏకపక్షంగా కాంగ్రెస్? అభ్యర్థులకు ఓట్లు పోలవడంతో ఆ పార్టీ ముఖ్య నేతలు కాస్త డీలాపడ్డారు. అయితే ఇప్పుడు పరిస్థితిలో మార్పు వచ్చిందని, రెండేళ్ల పాలనలో ప్రభుత్వ వ్యతిరేకత, యూరియా ఇబ్బందులు, హామీల అమల్లో వైఫల్యం లాంటి అంశాలు తమకు కలిసి వస్తాయని బీఆర్ఎస్? లీడర్లు చెబుతున్నారు. పార్టీ పరంగా మండల స్థాయిలో ముఖ్య నేతలతో చర్చించిన తర్వాత అభ్యర్థులను ఎంపిక చేసే ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఇప్పటికే భూపాలపల్లి నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ పరిస్థితులు అభ్యర్థుల వివరాలు సేకరిస్తున్నారు. బీజేపీ కూడా తమ ఉనికిని కాపాడుకునేందుకు ప్లాన్ చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే, పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓట్ శాతం పెరిగిందని, ఈసారి ఎక్కువ సర్పంచ్ స్థానాలు గెల్చుకుంటామని బీఆర్ఎస్ భావిస్తుంది. అదేవిధంగా అధికార పార్టీ కాంగ్రెస్ కూడా రెట్టింపు ఉత్సాహంతో ముందుకెళ్తుంది. నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు విజయవంతంగా అందించడం, మహిళలకు వడ్డీలేని రుణాలు అందించడం, ఈ మధ్యలోనే ఇందిరమ్మ పేరిట నాణ్యత గల చీరలు పంపిణీ చేయడం తమకు కలిసొచ్చే అంశంగా చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనా



కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ప్రధాన పార్టీలు సర్పంచ్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి.

**జిల్లాలో 248 సర్పంచ్, 2102 వార్డులకు ఎన్నికలు**


జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాల్లో గల మొత్తం 248 సర్పంచ్, 2102 వార్డులకు మూడు విడతల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు మొదటి విడతలో నామినేషన్ల పర్వం గురువారం మొదలైంది. అయితే సర్పంచ్, వార్డుసభ్యుల రిజర్వేషన్ల విషయానికొస్తే జిల్లాలో మొత్తం 248 పంచాయతీలకు గాను 17 పంచాయతీలు ఎస్టీ(జనరల్), 11 ఎస్టీ (మహిళ), 28ఎస్సీ (జనరల్), 23 ఎస్సీ (మహిళ), 25 బిసి (జనరల్), 21 బిసి (మహిళ), 64 జనరల్, 59 జనరల్ మహిళగా కేటాయించారు. అదేవిధంగా మొత్తం 2102 వార్డులకు గాను 133 ఎస్టీ (జనరల్), 88 ఎస్టీ (మహిళ), 261 ఎస్సీ (జనరల్), 155 ఎస్సీ (మహిళ), 257 బీసీ (జనరల్), 167 బీసీ (మహిళ), 565 జనరల్, 475 జనరల్ మహిళలకు కేటాయించారు. ఇదిలా ఉండగా జిల్లాలో మొత్తం 12మండలాలు ఉన్నాయి. నాలుగు మండలాల చొప్పున మూడు విడతల్లో ఎన్నికలను నిర్వహిస్తున్నారు. మొదటి విడతలో జిల్లాలోని గణపురం, రేగొండ, గోరికొత్తపల్లి, మొగుళ్లపల్లి మండలాల్లో గురువారమే నామినేషన్ల పర్వానికి తెరలేచింది. నాలుగు మండలాల్లోని 82 గ్రామ పంచాయతీల పరిధిలోని 712 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. 2వ దశలో చిట్యాల, టేకుమట్ల, భూపాలపల్లి, పలిమెల మండలాల పరిధిలోని 85 గ్రామ పంచాయతీలలోని 694 గ్రామ పంచాయతీలకు, 3వ దశలో మల్హర్ రావు, మహదేవపూర్, మహాముత్తారం, కాటారం మండలాలలోని 81 గ్రామ పంచాయతీలలోని 696 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడత డిసెంబర్ 11న, 2వ విడత 14న, 3వ విడత 17న పోలింగ్ నిర్వహించనున్నారు. మొత్తం 3,02,147 మంది ఓటర్లున్నారు. వారిలో పురుషులు 1,47,388 మంది, మహిళలు 1,54,744 మంది, ఇతరులు 15 మంది ఉన్నారు.



## కరీమాబాద్ విద్యార్థికి మొదటి బహుమతి

**వరంగల్ ఈస్ట్, నవంబర్ 27 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఏ. రిషికేష్ కు ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షలు మొదటి బహుమతి లభించింది. ఎల్టా వారు ప్రతి సంవత్సరం విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఒలంపియాడ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం శంభురుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షలలో విద్యార్థి పాల్గొని మొదటి బహుమతి సాధించాడు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వరరావు మరియు శంభునిపేట పాఠశాల హెడ్మాస్టర్ శారదాబాయి, ఒలంపియాడ్ ఎగ్జామ్ కోఆర్డినేటర్ అశోక్ తదితరుల చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా గైడ్ టీచర్ పోగు అశోక్ ను, బహుమతి సాధించిన విద్యార్థిని పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ పుట్టా రమేష్ మరియు రాజమౌళి,తిలక్, నరసయ్య, శ్రీ వాణి, శైలజ, కరుణకుమారి, అనూష, గౌస్,ప్రగతి కుమార్, మొదలగు ఉపాధ్యాయ బృందం అభినందించింది.

## వైజ్ఞానిక ప్రదర్శనలో అభ్యాస స్కూల్ విద్యార్థులు



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 27 (జనం సాక్షి) :** ఇన్స్పైర్ విభాగంలో టీచర్స్ ఫ్రెండ్లీ మిర్రర్ అనే అంశం పై అక్షాన పర్వేజ్ విద్యార్థిని పాల్గొన్నారు. గైడ్ టీచర్ గా సంతోష్ సార్ పాల్గొన్నారు. జూనియర్ విభాగం లో ఆల్టర్ నేటివ్ టు ప్లాస్టిక్ అంశంలో హిభ ఇరం విద్యార్థిని పాల్గొన్నారు. గైడ్ టీచర్ గా కేలోతు ప్రియాంక పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలను పలువురు ఆసక్తిగా తిలకించారు. ఈ గైడ్ టీచర్ లను విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ సార్ మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ ప్రిన్సిపాల్ మండల శిరీష, వైస్ ప్రిన్సిపాల్ రేహమత్ మేడం స్కూల్ ఇంచార్జి కోల రాము అభినందించారు.

## బిజెపి స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం



**పరకాల, నవంబర్ 27 (జనం సాక్షి):** పరకాల రూరల్ మండలానికి సంబంధించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం గురువారం రోజున పరకాల టౌన్ ఆఫీసులో పరకాల మండల అధ్యక్షులు కాస గాని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ మేకల రాజావీరు హాజరై ప్రతి గ్రామం లో బీజేపీ బలపరిచిన అభ్యర్తి సర్పంచ్ గా గెలిపించడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు పసుల బిక్షపతి , కొమ్మిడి మహేందర్ రెడ్డి, బాబు యాదవ్, పుట్ట రవీందర్ , సురేష్,దయ్యాల దేవరాజ్, మండల ప్రధాన కార్యదర్శులు గుండెబోయిన నర్సయ్య, జంగిలి రాజేందర్ రావు, మండల ఉపాధ్యక్షులు భాస్కర్ , పద్మ, సంతోష్ రావు, కార్యదర్శి మల్లారెడ్డి ,నాయకులు వీరాస్వామి,సంతోష్,శ్రీనివాస్ రెడ్డి ,కుమారస్వామి,సదయ్య, వెంకటేశ్వర్లు, రాకేష్, రాజేష్,ఓదెలు, కొమురయ్య, రాంబాబు, సంపత్, బిక్షపతి, మహేందర్ రెడ్డి,భగత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు చేనేత ఎన్నికల నిర్వహించాలి

**అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి బాసాని బాలకృష్ణ**



**శాయంపేట, నవంబర్ 27 (జనం సాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం కు ఎన్నికలు నిర్వహించాలని అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి బాసాని బాలకృష్ణ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి చేనేత సంఘానికి ఇన్చార్జి పాలకవర్గాన్ని కొనసాగిస్తూ ఎన్నికలు పెట్టకుండా నిర్లక్ష్యానికి గుర్తు చేస్తున్నారని తెలిపారు. చేనేత సంఘం కు ప్రభుత్వం నుండి వచ్చిన నిధులపై విచారణ చేయాలని , సంఘం పాలకవర్గం రాజీనామాను ఆమోదించి స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలి అన్నారు. ఇప్పటికైనా చేనేత సొసైటీ నిధులకు సంబంధించి విచారణ చేసి స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు చేనేత సంఘానికి కూడా ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

## ప్రతిభ కనబరిచిన జడ్పిహెచ్ఎస్ బాలికలు



**శాయంపేట ,నవంబర్ 27 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో ఆంగ్ల భాష ఉపాధ్యాయులు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి తెలంగాణ ఒలంపియాడ్ పరీక్షలో శాయంపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న దీవెన మొదటి బహుమతి సాధించింది. ఎడ్యు క్వెస్ట్ సీనియర్ విభాగంలో ఎండి రేష్మ మొదటి బహుమతి సాధించగా జూనియర్ విభాగంలో బి రుస్మిత ప్రథమ బహుమతి సాధించింది. నాలుగు బహుమతులకు గాను మూడు బహుమతులు పాఠశాల విద్యార్థులు సాధించారు. ఈ విద్యార్థులు జిల్లా స్థాయికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు శేఖర్ బాబుకు, బహుమతులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల నుండి మరిన్ని బహుమతులు గెలుపొందాలని ఆకాంక్షించారు.

## ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీలో రాజోలు విద్యార్థులకు ప్రథమ స్థానం




**కురవి, నవంబర్ 27(జనం సాక్షి):** ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) ఆధ్వర్యంలో గురువారం కురవి మండలస్థాయిలో నిర్వహించిన తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీలో జెడ్.పి.హెచ్. ఎస్ రాజోలు విద్యార్థులు సీనియర్స్ విభాగంలో ఎలుగం ఉదయ్ కిరణ్ ప్రథమ స్థానాన్ని, జూనియర్స్ విభాగంలో మాలోతు దుర్గేష్ ప్రథమ స్థానాన్ని సాధించారు. డ్యుక్వెస్ట్ టాక్ పోటీల్లో సీనియర్స్ విభాగంలో ఎలుగం విష్ణు ప్రియ ప్రథమ స్థానాన్ని, జూనియర్స్ విభాగంలో గుంటక అక్షయ ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్. రాఘవేందర్ గెలుపొందిన విద్యార్థులను మరియు గైడ్ టీచర్లైన డి.మోహన్, ఏ. రవికుమార్ లను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.బికు, వి. సురేష్, వి.రాజేశ్వరి, ఎం.కిషన్, ఎన్.వసంత, ఆర్. సతీష్ కుమార్, ఆర్.కిరణ్ కుమార్, ఎం.నరేష్, ఎం. ప్రకాష్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా లీగల్ సెల్ ఏర్పాటు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా బీజేపీ మద్దతు పొందిన సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్, ఎన్నికల ప్రక్రియలో చట్టపరమైన సహాయం అందించేం దుకు బీజేపీ జిల్లా లీగల్ సెల్ ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ అశోక్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు జిల్లాకేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ అభ్యర్థులకు నామినేషన్ ఫారం పూరించడం, పత్రాల పరిశీలన, అఫిడవిట్లు సిద్ధం చేయడం, స్క్రూటినీ సమయంలో చట్టపరమైన సూచన లు వంటి సహాయాలను లీగల్ సెల్ అంది స్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఏవైనా చట్టపరమైన సమస్యలు తలెత్తినప్పుడు తక్షణ స్పందన, అవసరమైన లీగల్ సదుపాయాలు మార్గదర్శకంగా 24 గంటలు అందుబాటులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

## మండల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో మెరిసిన తాడిచర్ల విద్యార్థులు



**మల్హర్, నవంబర్27 (జనంసాక్షి) :** మండలం లోని జడ్పీహెచ్ఎస్ తాడిచర్లలో మండల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీలను నిర్వహించగా మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో తాడి చర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి అభినందించారు. ఈ కార్యక్రమం నిర్వహణలో ఉపాధ్యాయులు జయ భాస్కర్, పూర్ణచందర్, శివరాణి, శర్మ, వాసవి, లలిత, ఉషారాణి చంద్రప్రకాష్, ప్రకాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహా మేడారం జాతరను సమన్వయంతో విజయవంతం చేద్దాం

- చెడు వ్యసనాల అలవాట్లపై అవగాహన సదస్సులు
- పశువుల అక్రమ రవాణాలను నిలిపివేస్తాం : జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్



**ములుగు బ్యూరో, నవంబర్27(జనం సాక్షి):** వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరగనున్న మహా మేడారం జాతరను పాత్రికేయులు,పోలీస్ సిబ్బంది, జిల్లా యంత్రాంగంతో కలసి సమన్వయంగా విజయవంతం చేద్దామని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు. గత జాతర సందర్భంగా జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అందరితో కలిసి ముందుకు సాగుతున్నామని అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో పాత్రికేయులతో సమన్వయ కమిటీ సమావేశం ఓఎస్డి శివం ఉపాధ్యాయ,డిఎస్పి రవీందర్ లతో కలిసి ఎస్పీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ కేకన్ మాట్లాడుతూ రానున్న మహా జాతరకు కోటి 50 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడానికి పదివేల మంది పోలీస్ సిబ్బంది నియమిస్తున్నామని, మేడారంలోని అమ్మవార్ల గద్దల వద్ద మాస్టర్ ప్లాన్ తో పనులు కొనసాగుతున్నాయని వివరించారు. జాతర సందర్భంగా అమ్మవార్లను దర్శించుకోవడానికి అందరికీ ఒకే నిబంధనలు ఉంటాయని,99 శాతం ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుందామని తెలిపారు. గతంలో రెండు జాతర సందర్భంగా పనిచేసిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నానని, భక్తులకు ఇబ్బంది కలగకుండా అమ్మవార్లను దర్శించుకోవడానికి గతంలో ఉన్న క్యూలైన్లకు అదనంగా మరో ఐదు క్యూలైన్లను ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. 8 క్యూ లైన్ ల ద్వారా భక్తులను అమ్మవార్ల దర్శనం కోసం అనుమతించి మూడు గేట్ల ద్వారా బయటికి పంపించడం జరుగుతుందని, జిల్లా పోలీసు యంత్రాంగం తీసుకునే నిర్ణయాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. జాతర సందర్భంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయబోతున్నామని, ప్రత్యేక నినాదంతో రోడ్డు ప్రమాదాలు జరగకుండా భక్తులకు వివరించడం జరుగుతుందని అన్నారు. జాతర సందర్భంగా ఇతర సమయాలలో పలు రకాల వాహనాలు వేగంగా వెళ్లకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగు జిల్లాలో గంజాయి అమ్మకాలు జరగకుండా నిఘా ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు..

**పెద్దవంగర నవంబర్ 27(జనం సాక్షి) :** పేదల సంక్షేమం పథకాలు కాంగ్రెస్ తోనే సాధ్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి , టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి,అన్నారు. గురువారం తొర్రూర్ లో పార్టీ కార్యాలయంలో పెద్దవంగర మండల రామచంద్రు తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ జాటోత్ అమల సక్రు నాయక్, మాజీ వార్డ్ మెంబర్ జాటోత్ భోజ్యా నాయక్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తరువాత రామచంద్రు తండా నుండి పదుల సంఖ్యలో కాంగ్రెస్ గూటికి చేరుతారని మాజీ ఉప సర్పంచ్ జాటోత్ అమల సక్రు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఫ్రీ బస్, 200యూనిట్ల ఉచిత కరెంట్, గ్యాస్ సబ్సిడీ, సున్నా వడ్డీకే రుణాలు, రూ. 10 లక్షల ఆరోగ్య శ్రీ, రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించలేకపోయింది. గత పదేండ్ల బీఆర్ఎస్ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లో వివరించి ఆయా గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మాజీ ఎంపిటిసి బానోత్ రవీందర్, జాటోత్ బబిడ వెంకన్న, సురేష్ శివ, జాటోత్ శివ,తదితరులు పాల్గొన్నారు.



## పావుశెట్టి సాంబయ్యను పరామర్శించిన టీఎస్ జేయు నేతలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టిఎస్ జేయు) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ తండ్రి సాంబయ్య అనారోగ్యం బారిన పడి చికిత్స పొందగా బాధిత కుటుంబాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా టిఎస్ జేయు యూనియన్ నాయకులు గురువారం పరామర్శించారు. జిల్లాలోని గణపురం మండలకేంద్రానికి చెందిన పావుశెట్టి సాంబయ్య ఇటీవల అనారోగ్యానికి గురికాగా హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న టీఎస్ జేయు నాయకులు గురువారం సాంబయ్యను పరామర్శించి, అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ జాయింట్ సెక్రటరీ తడుక సుధాకర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, ప్రధానకార్యదర్శి దొమ్మటి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు రవీందర్, సంయుక్త కార్యదర్శి కడపాక రవి, సహాయ కార్యదర్శి క్యాతం వెంకటేష్, హెచ్ 143 జిల్లా నాయకులు సంగెం శేఖర్ నాని, కనుకుల దేవేందర్ ఉన్నారు.

## బహుమతులు పంపిణీ



**పెద్దవంగర నవంబర్ 27(జనం సాక్షి) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మండల స్థాయిలో ఇంగ్లీష్ ఒలింపియాడ్, ఎడ్యుక్వెస్ట్ టాక్ అనే అంశాలపై పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఎడ్యుక్వెస్ట్ టాక్ సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ చిట్యాల పాఠశాలకు చెందిన రాపోలు రవికిర్తన్, జూనియర్ విభాగంలో దేశెట్టి శరణ్య ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంగ్లీష్ ఒలింపియాడ్ సీనియర్స్ విభాగంలో రాపోలు రవికిరణ్ మరియు జూనియర్స్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవుతాపురంకి చెందిన వరుణ్ ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలకు మండల విద్యాశాఖ అధికారి బుధారపు శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎల్టా మండల కన్వీనర్ జి. శివకుమార్, డీకే వెంకటేశ్వర్లు, తకి పాషా, అంజయ్య, భాస్కర్, రాజలింగం, కోటేశ్వర్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు బాలికల పాఠశాల విద్యార్థిని స్నేహ



**మహాదేవపూర్, నవంబర్ 27 (జనంసాక్షి)** రాష్ట్ర స్థాయి ఖో ఖో అసోసియేషన్ పోటీలలో బాలికల పాఠశాల విద్యార్థిని స్నేహ పాల్గొంటున్నది. మహాదేవపూర్ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థిని స్నేహ రాష్ట్రస్థాయి కోకో అసోసియేషన్ పోటీలలో పాల్గొంటుందని ప్రధానోపాధ్యాయులు జీ.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో జిల్లాస్థాయి ఖో ఖో అసోసియేషన్ వారు జిల్లాస్థాయి సెలక్షన్స్ నిర్వహించగా సెలక్షన్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈనెలనవంబర్ 28 నుండి 30 వరకు పటాన్ చెరువు సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న రాష్ట్రస్థాయి 44వ జూనియర్ నేషనల్ కోకో ఛాంపియన్ 2025 ఖో ఖో పోటీల లో విద్యార్థిని స్నేహ పాల్గొంటుందని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు తెలిపారు. రాష్ట్రస్థాయిలో పోటీల్లో పాల్గొని విజయం సాధించి జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థిని పాఠశాల పీడి గురుసింగాపూర్ణిమ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సరిత, మధు, సుధారాణి, సరితా దేవి, ఒలి పాష, శ్రీనివాస్, వసుదప్రియ, వీరేశం, సమ్మయ్య, లీలారాణి, రజిత, షాహిదాబేగం, ప్రసూన ,దీపిక, ఆంజనేయులు, అజ్మత్ పాషాలు విద్యార్థిని స్నేహను అభినందించారు.

## మోడల్ స్కూల్‌లో పిఎంశ్రీ నిధులు గోలుమాల్

- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చెయ్యాలి
- ప్రజా సంఘాల డిమాండ్



**మల్హర్,నవంబర్ 27(జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం ఎడ్లపల్లి గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ ను గురువారం ప్రజాసంఘాలు సందర్శన చేశారు. అనంతరం మోడల్ స్కూల్ లో జరిగిన పీఎం శ్రీ నిధులు పై ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు. ఎడ్లపల్లి మోడల్ స్కూల్ డెవలప్మెంట్ కొరకు పిమ్ శ్రీ నిధులు 21 లక్షల రూపాయలు మంజూరు అయినాయని పాఠశాలలో ఏలాంటి అభివృద్ధి కార్యక్రమం చేపట్టకుండా తప్పుడు లెక్కలు చూపించారని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ 21 లక్షల రూపాయలు ప్రభుత్వ నిధులు స్వాహా చేయశాడని అంతేగాకుండా మోడల్ స్కూల్ లో నైట్ వాచ్ మెన్ డ్యూటీ చేయకుండా వాచ్మెన్ పేరు మీద వచ్చిన జీతాన్ని సైతం ప్రిన్సిపాల్ తీసుకొని సొంతానికి వాడుకొంటున్నాడని, అలాగే మోడల్ స్కూల్ లో రెగ్యులర్ గా ఇద్దరు స్కావేంజర్లను నియమించాల్సి ఉండగా ఒక వర్కర్ నియమించి, ఇంకో వర్కర్ రికార్డు లో చూపించి ఒక వర్కర్ జీతం ప్రిన్సిపాల్ అమాంతం మింగుతున్నాడని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. వెంటనే సంబంధిత ఉన్నత అధికారులు ఎడ్లపల్లి మోడల్ స్కూల్ లో జరిగిన అవినీతి, అక్రమాలపై దృష్టి సారించి పాఠశాల నిధుల గోల్ మాల్ కు పాల్పడిన ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలనీ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయని పక్షంలో ప్రజా సంఘాల నాయకులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ అసంఘటిత సంఘాల కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఐతు బాపు, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపుయాదవ్, తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి, ఆదివాసీ మహిళా నాయకురాలు కాల్నేని రాజమణి, ఆదివాసి జిల్లా నాయకుడు గొట్టం ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరాచల రామచంద్ర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



**లింగాల ఘణపురం, నవంబర్ 27 (జనం సాక్షి):** జీడికల్ గ్రామంలోని శ్రీ వీరాచల రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవాలు సందర్భంగా సుప్రసిద్ధ ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరాచల రామచంద్ర స్వామి దేవస్థానం హుండీ ఆదాయం 2లక్షల 57 వేల868 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఈవో వంశీ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ నిఖిల్, భరత్, మల్లేష్, అర్చకులు భార్గవచార్యులు, మురళీకృష్ణ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బందికి రెయిన్ కోట్లు పంపిణీ

- ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్



**ములుగు బ్యూరో, నవంబర్ 27 (జనం సాక్షి):** గురువారం రోజున ములుగు జిల్లా కేంద్రంలో పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో డిజిపి ఆఫీస్ నుంచి వచ్చిన రెయిన్ కోట్లు,టీ షర్ట్ లను జిల్లా సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు కాలం, సమయంతో సంబంధం లేకుండా 24 గంటలు విధి నిర్వహణలో ఉంటారని,అట్టివారికి కాలానుగుణంగా, రెయిన్ కోట్లు,స్వెట్టర్ లు,టీ షర్ట్ లు, ఇవ్వడం ద్వారా వారి విధులలో వారికి కొంత తోడ్పాటు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి శివ ఉపాధ్యాయ, ములుగు డిఎస్పి రవీందర్,ఆర్ఐ అడ్మిన్ స్వామి సిబ్బంది పాల్గొన్నారు.

# మొదటి రోజు సర్పంచ్‌లకు 45, వార్డులకు 35 నామినేషన్లు

● **జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు 4 మండలాల్లోని గణపురం, కొత్తపల్లిగోరి, రేగొండ, మొగుళ్లపల్లి మండలాల్లోని 82 గ్రామ పంచాయతిలకు మొదటిరోజు 45 మంది సర్పంచ్ అభ్యర్థులుగా, 712 వార్డులకు 35 మంది వార్డుసభ్యులుగా నామినేషన్లు వేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. ఈ మేరకు జిల్లాకేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో 4 మండలాల్లోని 82 గ్రామ పంచాయతీల పరిధిలోని 712 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణను గురువారం 27న ఉదయం 10.30 గంటల నుండి 29 సాయంత్రం 5 గంటల వరకు సమయం ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ నిర్ణీత సమయంలో నామినేషన్లు దాఖలు చేసేందుకు అన్ని రిటర్నింగ్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణకు నోడల్ అధికారులు, ఎస్‌ఎస్టీ, ఎఫ్‌ఎస్టీ, ఎంసిసి టీములు పటిష్ట పర్యవేక్షణ చేయాలని, ఎన్నికల నిర్వహణలో ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. ఏదేని ఫిర్యాదుల కోసం 24 గంటలు పని చేయు విధంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము 9030632608 నంబర్ కు కాల్ చేయాలని ఆయన తెలిపారు.



## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక

**కురవి, నవంబర్ 27(జనం సాక్షి):** రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ బాస్కెట్ బాల్ 14 సంవత్సరాల విభాగంలో రాజోలు ఉన్నత పాఠశాల విద్యార్థులు జరుపుల లక్షిత, బోడ శ్రీదేవి, యశ్వంత్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘువేందర్ తెలిపారు. గత నెలలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయి ఎంపికై ఈ నెల 28 నుండి 30 వరకు హైదరాబాద్ లోని కండ్లకోయలో జరుగనున్న స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు 14 సంవత్సరాల విభాగంలో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులు,వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి కాశీనాథ్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘువెందర్, ఉపాధ్యాయ బృందం దామోదర్ రెడ్డి, మోహన్, బీకు, సురేష్,రాజేశ్వరి, రవికుమార్, కిషన్, వసంత,భవాని, సతీష్, కిరణ్, నరేష్, రజనీ రాణి, ప్రభాకర్, శ్రీదేవి, ప్రకాష్ మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## రేపు దివ్యాంగుల ఆటల పోటీలు

● **జిల్లా సంక్షేమ అధికారి టి రవి**

**ములుగు ప్రతినిధి, నవంబర్ 27(జనంసాక్షి) :** జిల్లా లోని దివ్యాంగులకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం-2025 సందర్భంగా ములుగు జిల్లాలోని దివ్యాంగులందరికీ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ నెల 29న క్రింది తెలిపిన జిల్లా స్థాయి ఆటల పోటీలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం ములుగు నందు జరుపబడునని జిల్లా సంక్షేమ అధికారి టి రవి తెలియచేశారు. కావున ఆసక్తి గల దివ్యాంగులు ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నందు హాజరు కాగలరు. జిల్లాలోని దివ్యాంగులందరికీ జూనియర్స్ 10-17 సీనియర్స్ 18 - 54 విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించబడును. ఈ ఆటల పోటీలలో పాల్గొనే దివ్యాంగులు సదరం మరియు ఆధార్ కార్డు తీసుకొని రాగలరు అలాగే ఇందులో గెలుపొందిన మొదటి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపబడును కావున ఆసక్తి ఉన్న దివ్యాంగులు అందరూ పాల్గొనగలరు. అందులకు(విహెచ్): 1. రన్నింగ్, 2.షాట్ పుట్, 3. చెస్

వినికిడి లోపం(హెచ్ హెచ్): 1.రన్నింగ్, 2. షాట్ పుట్, 3. జవేలిన్ త్రో, శారీరకం (ఓహెచ్): 1.షార్ట్ పుట్, 2. జవేలిన్ త్రో, 3.క్యారమ్స్, బుద్ధి మంద్యం(ఎం ఆర్): 1.రన్నింగ్, 2.షాట్ పుట్

ఇతర వివరముల కొరకు జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ, ములుగు కార్యాలయం నందు సంప్రదించగలరని జిల్లా సంక్షేమ అధికారి తుల రవి తెలిపారు.

# 600 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

● **సివిల్ సప్లై జిల్లా మేనేజర్ మహేందర్**

**పరకాల,నవంబర్ 27 (జనం సాక్షి) :** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సివిల్ సప్లై జిల్లా మేనేజర్ (డీఎం) మహేందర్ అధికారులను, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారం రోజుల్లోగా కొనుగోలు పూర్తిచేసి, చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

**600 మెట్రిక్ టన్నుల సేకరణ**

శుక్రవారం పరకాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఎం మహేందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు జరిగిన ధాన్యం సేకరణ వివరాలను ఆయన పరిశీలించారు. అధికారుల నుంచి అందిన సమాచారం ప్రకారం, జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 600 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు ఆయన తెలిపారు. అయితే, వర్షాలు పడే అవకాశం ఉన్నందున, మిగిలిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, గోదాములకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలని, తేమశాతం నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని డీఎం మహేందర్ ఈ సందర్భంగా కోరారు. తాలు, మట్టి లేకుండా శుభ్రం చేసిన ధాన్యానికి తక్షణమే కొనుగోలు ఉంటుందని స్పష్టం చేశారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, సంచుల (బస్తాలు) కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు డీఎం మహేందర్ దిశానిర్దేశం చేశారు. ఆయనతోపాటు పరకాల వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జగదీశ్వర్ రెడ్డి , ఎఒ శ్రీనివాస్ పిఏసిఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ ను కలిసిన ఎన్నికల పరిశీలకులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు, టీజీఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఫణింద్ర రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, పోలింగ్ నిర్వహణకు తీసుకుంటున్న ముందస్తు చర్యలపై చర్చించారు.

**ఓటర్లకు సౌకర్యంగా టె పోల్ మొబైల్ యాప్**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు సౌకర్యవంతంగా ఎన్నికల సమాచారాన్ని అందించేందుకు రూపొందించిన టె పోల్ మొబైల్ యాప్ గూగుల్ ప్లే స్టోర్ లో అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ యాప్ ద్వారా ఓటర్లు పోలింగ్ కేంద్ర వివరాలు, ఓటర్ స్లిప్పు నమోదు సమాచారం సులభంగా తెలుసుకో గలుగుతారని పేర్కొన్నారు. ప్రతి ఓటరు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో ఓటరు అవగాహన, ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలలో తమ ఓటు హక్కు వినియాగించుకోవాలని అన్నారు. ఈ యాప్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు.

**విద్యార్థులకు సైన్స్ పై ఆసక్తిని పెంచాలి**

విద్యార్థులలో సైన్స్ పై ఆసక్తిని పెంపొందించడంతో పాటు నాణ్యమైన విజ్ఞాన విద్యను అందించేందుకు ప్రథం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టెమ్ ఎడ్యుకేషన్ ఫర్ ఇన్నివేషన్ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ చాంబర్ లో ప్రథం ఫౌండేషన్ బృందంతో కలిసి, జిల్లాలోని పాఠశాలల్లో సైన్స్ బలోపేతానికి చేపట్టనున్న కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ అంశాలపై అవగాహన పెంచేలా ఆన్లైన్ వీడియోలు, టీచర్లకు ప్రత్యేక గైడెన్స్, స్టెమ్ ఆధారిత బోధన విధానాలు అమలు చేయనున్నట్లు ఆయన వివరించారు.

**ఆధార్ సేవలు ప్రజలకు సక్రమంగా అందేలా చూడాలి**

ఆధార్ సేవలు ప్రజలకు సక్రమంగా అందేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ చాంబర్ లో విద్య, వైద్య, సంక్షేమ, తపాల, ఈడీఎం తదితర శాఖల అధికారులతో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారి రాజేందర్, వైద్యశాఖ అధికారి డా మధు సూదన్, సంక్షేమ అధికారి మల్లేశ్వరి, ఈడీఎం శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు, సమాచారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

● **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టిఎస్**



**ములుగు ప్రతినిధి, నవంబర్ 27(జనంసాక్షి) :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొదటి విడత ఎన్నికలలో 48 సర్పంచ్, 420 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎంసిఎంసి, ఎంసిసి, ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం, కానుకల పంపిణీ, ప్రచారం, అక్రమ నగదు రవాణా, ఇతర ప్రభావిత అంశాలపై నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశాలు ఎవరి దృష్టిలోకైనా వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్ నం.18004257109 లో ఫిర్యాదు చేయవచ్చని, ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థులతో మాక్ పార్లమెంటు..



**పర్వతగిరి, నవంబర్ 27 (జనం సాక్షి) :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాల యందు మాక్ పార్లమెంట్ 2025, 26 గా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె నవీన్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు ఇలాంటి కార్యక్రమంలో పాల్గొంటే రాజ్యాంగం,రాజ్యాంగ చట్టాలపై అవగాహన కలుగుతుందనీ, పార్లమెంట్ పై అవగాహన కలుగుతుందనీ సాంఘిక శాస్త్ర బోధకుడు వెంకన్న మరియు ఉపాధ్యాయులు అన్నారు. స్పీకర్ గా: భూక్య హారిక, ప్రధానమంత్రిగా ప్రభాస్, ప్రతిపక్ష నేతగా ఎండి ఉజ్మా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నామినేషన్ సెంటర్లు,పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ..





**పర్వతగిరి, నవంబర్ 27 ( జనం సాక్షి) :** జిల్లా ఎన్నికల అధికారి,వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి మరియు జిల్లా జనరల్ అబ్జార్వర్ బాల మాయాదేవి (కమిషనర్ బీసీ వెల్ఫర్ ఐఎఏస్ )గురువారం మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిసెంబర్ 11 తేదీన జరగనున్న సర్పంచ్ వార్డు మెంబర్ ల ఎన్నికల పోలింగ్‌లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని వారు స్థానిక అధికారులను ఆదేశించారు. మండలంలోని అన్నారం, పర్వతగిరి మండల కేంద్రంలో గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన నామినేషన్ ప్రక్రియ మరియు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. అన్నారం గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని గ్రామపంచాయతీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ సిబ్బందికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఫర్నిచర్, లైటింగ్,వెబ్ కాస్టింగ్,త్రాగు నీరు,టాయి లెట్లు సిద్ధం చేయాలని తహశీల్దార్ మరియు ఎంపీడీవోను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్‌తో పాటు మైక్రో అబ్జర్వర్లను నియమించనున్నామన్నారు.



## ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ

**భీమిని నవంబర్ 27 జనం సాక్షి :** భీమిని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సుధాకర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు తనిఖీలో భాగంగా ఆసుపత్రిలో పలు రికార్డులను పరిశీలించారు ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత పాటించాలని వెనుకవైపుగా ఉన్న చెత్తను తొలగించాలని మొక్కలు నాటి పెంచేలా చూడాలని సిబ్బందికి సూచించారు అనంతరం సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో మాట్లాడుతూ విధుల పట్ల ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలు పనిచేస్తున్న ఏఎన్ఎంలు విధులను సక్రమంగా నిర్వహించాలని గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగేలా పనిచేయాలని కాన్పులు ఎక్కువగా ఆస్పత్రిలో జరిగేలా అవగాహన కల్పించాలని ప్రైవేట్ వైద్యుల వద్దకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే కానుపులు చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న సిబ్బంది అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు ఆసుపత్రిలో రాత్రి డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళ్లే ఓపిఐఎన్ఎం వెళ్ళకముందే డ్యూటీకి వచ్చే ఏఎన్ఎం తొందరగా ఆస్పత్రికి వచ్చి రిలీవ్ ఇవ్వాలని. కచ్చితంగా ఆసుపత్రిలో డ్యూటీలో ఉండాలని సూచించారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో డ్యూటీలకు సక్రమంగా రావడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయని వీటిని సిబ్బంది మెరుగుపరుచుకోవాలని సూచించారు డిప్యూటీ డిఎంహెచ్వో వెంట ఆసుపత్రి వైద్యాధికారి అనిల్ కుమార్ సిహెచ్ఓ సత్తయ్య జలపతి ఉమాశంకర్ ఏఎన్ఎంలు సిబ్బంది ఉన్నారు



## ఆశ్రమ పాఠశాల విద్యార్థికి గాయాలు

**దస్తురాబాద్, నవంబర్ 27 (జనంసాక్షి):** మండలంలోని మల్లాపూర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆత్రం నగేష్ అనే విద్యార్థి పాఠశాల భవనం పై నుండి కింద పడ్డాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాందేవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆత్రం నగేష్ అనే విద్యార్థి 4వ తరగతి చదువుతున్నాడని ఆయన తెలిపారు. అయితే విద్యార్థి గురువారం బట్టలు ఉల్లారవేస్తూ ప్రమాదవశాత్తు భవనం పై నుండి జారిపడటంతో తలకు తీవ్రమైన గాయాలు అయ్యాయని ఆయన తెలిపారు. విషయం తెలిసి హుటాహుటిన జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. చికిత్స నిమిత్తం విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉందని, విద్యార్థిని వారి తల్లిదండ్రులతో పంపివ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

## రైతుల ఖాతాలలో వరిధాన్యం నగదు జమ

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య

**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 27, (జనంసాక్షి)**

జిల్లాలో 2025-26 సీజన్ కు సంబంధించి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని విక్రయించిన రైతుల వివరాలు ఆన్ లైన్ చేసిన వారి ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.



గురువారం జిల్లాలోని ఇటిక్యాలలో మెప్మా ఆధ్వర్యంలో, గుల్లకోటలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందని తెలిపారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన అధికారులు



**దస్తురాబాద్, నవంబర్ 27 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని పలు గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను గురువారం మండల అధికారులు పరిశీలించారు. నామినేషన్ కేంద్రాలలో నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులకు సందేహాలు ఉన్నట్లయితే వారి కొరకు సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసామని ఎంపీడిఓ అరుణ తెలిపారు. ఎంపీడిఓ మాట్లాడుతూ క్లస్టర్ వారిగా మూడు కేంద్రాలను(దస్తూరాబాద్, మున్యాల, బుట్టాపూర్) ఏర్పాటు చేసామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ బత్తుల విశ్వంబర్, ఎస్ఐ సాయి కుమార్, ఎంపీఓ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ



**దస్తురాబాద్, నవంబర్ 27 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని బుట్టాపూర్ గ్రామ సమీపంలో వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ సాయి కుమార్. వాహన దారులు అందరు వాహన పత్రాలని కలిగి ఉండాలని మరియు సరైన నంబర్ ప్లేట్ కూడా ఉండాలని, వాహనంపై ఎటువంటి చలాన్‌లు ఉండకూడదని తెలిపారు. ద్విచక్ర వాహనం, ఆటో రిక్షా వాహనం, ట్రాక్టర్లు మరియు కార్లు మైనర్ డ్రైవింగ్ చేయడానికి అనుమతించబడదు, ఒక వేళ నిబంధనలను ఉల్లంగిస్తే వాహనాల యజమానులకు కఠినమైన శిక్ష తప్పదు అని తెలిపారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎప్పుడు వెంట తీసుకుని వెళ్లాలని, తప్పకుండ ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలని కోరారు. తగిన పత్రాలు లేని వాహనానికి చలానా వేసినట్లు ఎస్ ఐ తెలిపారు. ఎన్నికల వేళ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలిసిన ఎన్నికల జిల్లా వ్యయ పరిశీలకులు



**నిర్మల్ బ్యూరో,నవంబర్ 27(జనం సాక్షి)** గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి జిల్లాకు వ్యయ పరిశీలకులుగా(ఎక్స్పెండ్ టీచర్ అబ్జర్వర్) నియమించబడిన సయ్యద్ సలావుద్దీన్ గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఇరువురు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై చర్చించారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

### బిజెపి జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్



**నిర్మల్ బ్యూరో, నవంబర్27(,జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతాయని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితిష్ రాథోడ్ అన్నారు. గురువారం నిర్మల్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీల అభివృద్ధి, గ్రామీణ రోడ్లు, పిఎం కిసాన్, మరుగుదొడ్లు, ఉపాధి హామీ పథకం, వీధి దీపాలు, స్మశాన వాటికలు వంటి పనులు అన్నీ కేంద్ర నిధులతోనే కొనసాగుతున్నాయి అన్నారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గ్రామాల్లో ప్రచారం చేయాలని బిజెపి కేడర్ కు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, జిల్లా నాయకులు చిన్నారెడ్డి, నల్ల రమేష్,కరిపే విలాస్,నర్సరెడ్డి, మండలాధ్యక్షులు పాల్గొన్నారు

## నామినేషన్ కేంద్రాల వద్ద 144 సెక్షన్



**దస్తురాబాద్, నవంబర్ 27 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్ఐ సాయి కుమార్ తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాలయినా దస్తూరాబాద్, మున్యాల, బుట్టాపూర్ కేంద్రాలను గురువారం ఆయన పరిశీలన చేశామని తెలిపారు. కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేసామని తెలిపారు. అవంచానియా సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఎన్నికల వేళ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు.

## సీనియర్ జర్నలిస్ట్ రవీందర్‌కు పరామర్శ



**నిర్మల్ రూరల్, నవంబర్27,(జనంసాక్షి )** నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీయూడబ్ల్యూజే నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌ను యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కే. విరాహత్ అలీ గురువారం సాయంత్రం పరామర్శించారు. రవీందర్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రవీందర్ చేసిన సేవలను ఆయన కీర్తించారు. అవసరమైతే యూనియన్ తరఫున పూర్తి సహాయ సహకారాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. రవీందర్ త్వరగా కోలుకుని విధుల్లో చేరాలంటూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు, హైదరాబాద్ జర్నలిస్టుల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో యువకుడు మృతి



సారంగాపూర్,నవంబర్27(జనం సాక్షి) ఆదిలాబాద్ జిల్లా నేరడి గుండా మండల కేంద్రానికి చెందిన అల్వే చరణ్,(25) అను వ్యక్తి సారంగాపూర్ మండలం మహబూబ్ ఘాట్ లొద్ది దర్గా దగ్గరలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ పెళ్లి సంబంధాలు కుదరడం లేదని మానసిక బాధతో మనస్థాపం చెంది బుదవారం మధ్యాహ్నం నిర్మల్ వెళ్లి వస్తానని ఇంట్లో నుండి బయలుదేరీ తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆచూకీ కోసం వెతకగా మహబూబ్ ఘాట్ కొద్దిలో ఉరి వేసుకొని కనిపించినట్టు అతని సోదరుడు సాయికుమార్ పోలీసులకు తెలిపాడు. తాను ఇచిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు

## ఆరంభమైన పంచాయితీ నామినేషన్లు



ఖానాపూర్ నవంబర్ 27 (జనం సాక్షి) : మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని నామి నేషన్ల ప్రక్రియ ప్రారంభ మైంది. గురువారం మొదటి రోజు మండలంలోని 25 గ్రామ పంచాయతీలకు సంబంధించి 16 నామినేషన్లు దాఖలు కాగా 192 వార్డులకు సంబంధించి ఏడుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు కాగా మండలంలో ఏడు సెక్టర్లలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్నట్లు ఎంపీడీవో రమాకాంత్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో రాణింపు



రామకృష్ణాపూర్, నవంబర్ 27(జనంసాక్షి): మంచిర్యాల జిల్లా ఆర్కేపీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నాల్గవ తరగతి విద్యార్థిని దీక్షిత రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించింది. సెప్టెంబర్ 20న జరిగిన జిల్లాస్థాయి సెలెక్షన్ పోటీల్లో అండర్%–%14 స్పారింగ్ ఫైట్ విభాగంలో విజయం సాధించిన దీక్షిత, నవంబర్ 3న జరిగిన జోనల్ స్థాయి పోటీల్లో కూడా గెలుపొందడంతో రాష్ట్రస్థాయికి ఎంపికైంది. అనంతరం 24వ తేదీన వికారాబాద్‌లో జరిగిన 69వ ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ సాధించి జిల్లా గౌరవాన్ని పెంచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వైద్య వనజ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్, కోచ్ జూల శ్రీనివాస్ , స్టాఫ్ సభ్యులు దీక్షితకు సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ యాకూబ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయిలో రాణించడం గర్వకారణమని, క్రీడలను ప్రోత్సహిస్తున్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీఈఓ యాదయ్య, డివైఎస్ఓ హనుమంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. సెల్ఫ్ డిఫెన్స్ విద్య ద్వారా విద్యార్థుల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని, ఆరోగ్యానికి కూడా ఉపయోగకరమని పేర్కొన్నారు.

## వీరాంజనేయ శివసాయి జంగల్ హనుమాన్ ఆలయ అధ్యక్షుడుగా కొక్కుల ప్రదీప్



ఖానాపూర్ రూరల్ 27 నవంబర్ (జనం సాక్షి) : ఖానాపూర్ లోని ఉత్తరవహిణి గౌతమి గోదావరి నది తీరాన వెలిసిన వీరాంజనేయ శివసాయి సమాజ్ జంగల్ హనుమాన్ ఆలయ అధ్యక్షుడు గా కొక్కుల ప్రదీప్ ను గురువారం ఆలయంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన అధ్యక్షుడు కొక్కుల ప్రదీప్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేసి అభివృద్ధి దిశలో తీసుకువెళ్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం,తోట సత్యం,కౌట మహేష్,తోట సుమిత్,జన్నారపు శంకర్,పరిమి సురేష్,వెంకటాద్రి,దివాకర్,గౌరికర్ రాజు,విలాస్,రాజేందర్ గుగిల్లా,జక్కుల మహేందర్,గుగిల్ల సతీష్,పరం కుశం శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మహిళా సంఘాలు, గ్రామస్తులు



కడెం: నవంబర్ 27(జనం సాక్షి) కడెం మండలంలోని మాసాయిపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహిళా సంఘాల అధ్యక్షులు, గ్రామస్తులు రైతులు కలిసి గురువారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల అధ్యక్షులు, విడిసి చైర్మన్, మాజీ చైర్మన్, గ్రామస్తులు పలువురు రైతులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసినందుకు, రైతులు పండించిన తమ పంటను కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకునేలా చేసి రైతుకు చాలా మేలు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రజలు ఎవరు గెలవరులను నమ్మకూడదని, ప్రభుత్వం కొనుగోలు చేసిన కేంద్రాల వద్దే తమ పంటను అమ్ముకోవాలని అన్నారు. కేంద్రాల వద్ద ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తున్నందుకు ప్రభుత్వానికి, నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బుజ్జి పటేల్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివో లీడర్ హసీనా, కట్ట వనిత, గుగులవత్ కమల, కట్ట రాజు, పోతుగంటి సత్తవ్వ, కుకారికారి వరలక్ష్మి, విడిసి అధ్యక్షులు రత్నాల రాజేష్, ఎస్.కె హైమద్, బుర్ర రమేష్ గౌడ్, ఉత్కం వెంకటేష్, కుంటల నరసయ్య, చింతకింది లచ్చన్న, గంగన్న, పిల్లి భీమన్న, జాడి లింగన్న, మాసం మహేష్, సంగం శేఖర్, రెడ్డి నరసయ్య, గాదే సాయికుమార్, దుర్గం బుచ్చన్న, దుర్గం వినయ్, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

### జాతీయ పత్రికా దినోత్సవంలో వక్తల పిలుపు



నిర్మల్ బ్యూరో, నవంబర్ 27:(జనంసాక్షి) : జర్నలిస్టులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉండేందుకు విలేకరులు విధులతో పాటు హక్కుల కోసం ఉద్యమించాలని వక్తలు పిలుపునిచ్చారు. నిర్మల్ ప్రెస్ క్లబ్‌లో జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జరిగిన కార్యక్రమంలో విశ్రాంత పాత్రికేయులు కట్టా నాగచారి, గంగాధర్, పత్తి శివప్రసాద్, సిహెచ్ఎల్ఎన్ చారి, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎంసి. లింగన్నలు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమై, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సురేందర్ కుమారుడు సాయి చరణ్‌కు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ఆధిపత్యం వల్ల పత్రికా రంగం సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో పాత్రికేయులు నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి అని సూచించారు. పాత్రికేయులకు హెల్త్ కార్డు, జీవన భృతి , ఇళ్ల స్థలాలు, పిల్లల విద్యకు రాయితీలు ఇవ్వాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాసం శ్రీధర్, కార్యదర్శి బి. లక్ష్మీనారాయణ, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయితీ ఎన్నికల పరిశీలకుల పర్యవేక్షణ

ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి): త్వరలో జిల్లాలో జరుగనున్న పంచాయితీ ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు నియమితులైన ఎన్నికల సాధారణ పరిశీలకులు టి. వెంకన్న, వ్యయ పరిశీలకులు ఎల్. విజయ గురువారం కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షాకు పూల మొక్కను అందజేసి, మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పంచాయితీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది శిక్షణ, ఓటర్ల సౌకర్యాలు, నిబంధనల అమలు, వెబ్‌కాస్టింగ్, వ్యయ పరిమితులపై పరిశీలకులు కలెక్టర్‌తో చర్చించారు. ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలను వారు సమీక్షించి, అవసరమైన సూచనలు చేశారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా పంచాయతి అధికారి రమేష్, డివైఎస్ఓ శ్రీనివాస్, డిఎల్పీవో ఫణిందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి

### బీజేపీ బలపరచిన సర్పంచ్, వార్డ్ సభ్యులను మెజారిటీతో గెలిపించండి

### మనుకోట జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు



గూడూరు,నవంబర్ 27 (జనంసాక్షి): "కేంద్ర ప్రభుత్వం నిదులతో గ్రామ పంచాయతీల అభివృద్ధి జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు" అన్నారు. గురువారం గూడూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందుతాయని,గత పది సంవత్సరాల నుండి తెలంగాణలో గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాయంటే కేవలం కేంద్ర ప్రభుత్వం నిదులతోనేనని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు అనేక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులను నేరుగా గ్రామ పంచాయతీల ఖాతాలకు విడుదల చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలు సరైన సమయంలో నిర్వహించి ఉంటే కేంద్రం నుండి అనేక నిధులు వచ్చేవని అన్నారు. ఇప్పుడు జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచినటువంటి సర్పంచ్ అభ్యర్థులను,వార్డు మెంబర్లను అధిక సంఖ్యలో గెలిపించి గ్రామపంచాయతీలు అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మెరెడ్డి సురేందర్,పొదిల నరసింహారెడ్డి,చెల్పూరి వెంకన్న , జిల్లా ప్రధాన కార్యదర్శులు గడ్డం అశోక్ కుమార్ ,గుగులోత్ మధన్ నాయక్,సీనియర్ నాయకులు శశివర్ధన్ రెడ్డి,కేసముద్రం మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్,ప్రధాన కార్యదర్శిలు, బోగోజు నాగేశ్వర చారి,భువనగిరి ఉపేందర్,మండల ఉపాధ్యక్షులు చిలగోల వెంకటేష్,సింగంశెట్టి మధుకర్, యనమల సందీప్,గూడూరు ,కేసముద్రం మహబూబాద్ రూరల్ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆంగ్ల భాషలో మండల స్థాయి విద్యార్థులకు పోటీలు

**గూడురు,నవంబర్27(జనంసాక్షి):** గూడూరు మండలంలో ఉన్నత పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు మండల స్థాయిలో ఆంగ్ల భాష ఒలంపియాడ్,ఎడుక్వెస్ట్ టెస్ట్ పోటీలు గురువారం నిర్వహించమని మండల విద్యాశాఖ అధికారి రవి కుమార్, జెడ్ పి హెచ్ ఎస్ బాలుర ప్రధానోపాధ్యాయులు సామల సత్యనారాయణ తెలిపారు.ఈకార్యక్రమంలో జడ్జిలుగా శ్రీదేవి వ్యవహారించారు.ఈ ఆంగ్ల ఓలింపియాడ్ లో జూనియర్,జెడ్ పి హెచ్ ఎస్ మచ్చర్ల నుండి ఓం సాయి, ఎండీ షాహిద్ లు, ప్రథమ బహుమతి సాదించారాని,ఎడుక్వెస్ట్ టాక్ ఉపన్యాస విభాగంలో జూనియర్ లో ఎం.లావణ్య, జెడ్ పి హెచ్ ఎస్ అయోధ్యపురం, సీనియర్ విభాగంలో కె. యస్వంత్ రాజ్ జెడ్ పి హెచ్ ఎస్ బాలుర ఉన్నత పాఠశాల నుండి ప్రథమ బహుమతి పొందారు. స్ట్రీమ్ 2 లో ఆంగ్ల ఒలంపియాడ్ లో కేజీబీవీ బ్రాహ్మణ పల్లి నుండి ఎ.కృప ప్రథమ బహుమతి పొందారు. ఈ పోటీలకు కన్వినర్లుగా అనిత,సాంబయ్య లు వ్యవహారించారు.అనంతరం సినియర్ విభాగంలో పోటీలలో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులకు రవి కుమార్,సామల సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం అందజేశారు.ఈకార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు శరత్,లక్ష పతి,బాలమురలి,శ్రీనివాస్,వెంకటేశ్వర్లు,శ్రీదేవి అనురాధ,తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు చెన్నూరు క్రీడాకారులు

**పాలకుర్తి, నవంబర్ 27(జనంసాక్షి)** రాష్ట్రస్థాయిలో జరిగే సాఫ్ట్బాల్ పోటీలకు మండలం లోని చెన్నూరు గ్రామానికి చెందిన క్రీడాకారులు ఎంపికయ్యారు. చెన్నూరుకు చెందిన బాలబోయిన సందీప్, రావుల కుమార్లు ఎంపికైనట్లు జిల్లా సాఫ్బాల్ అసోసియేషన్ బాధ్యుడు ఎన్. భగత్ మాట్లాడుతూ జనగామ జిల్లా కేంద్రంలో ఈ నెల 2న ప్రీస్టన్ ఇన్స్టిట్యూట్ మైదానంలో జిల్లా స్థాయిలో జరిగిన సీనియర్ పురుషుల సాఫ్ట్బాల్ క్రీడాకారుల ఎంపిక పోటీలను నిర్వహించగా మంచి ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి క్రీణాలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 28, 29 తేదీల్లో ఆదిలాబాద్ ఇల్లా ఇచ్చోడలో జరిగే 12వ రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్బల్ చాంపియన్ షిప్ పోటీల్లో వారు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రసాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులను మండలంలోని అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు అభినందించారు.

# తహసిల్దార్ ఎదుట బైండోవర్




**ఖానాపూర్ నవంబర్ 27 (జనం సాక్షి) :** ఎక్సైజ్ శాఖ నిబంధనలను ఉల్లంఘించి గుడుంబా విక్రయిస్తున్న పలువురిని తాహసిల్దార్ సుజాత రెడ్డి ఎదుట ఎక్సైజ్ శాఖ అధికారులు బైండోవర్ చేశారు. గురువారం తాహసిల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసిన సందర్భంగా తాహసిల్దార్ గుడుంబా నేరస్తులను హెచ్చరించారు. ఇలాంటి నేరాలకు పాల్పడితే చట్టపైన కఠిన చర్యలతో పాటు ప్రభుత్వ ఫలాలు దరి చేరవని తెలిపారు. చట్ట వ్యతిరేక విధానాలకు పాల్పడకుండా సన్మార్గంలో మసలుకోవాలని ఆమె సూచించారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు

**ఖానాపూర్ నవంబర్ 27 (జనం సాక్షి)**



పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు ఆయేషా మసరత్ ఖానం పరిశీలించారు. గురువారం మండలంలోని సుర్జాపూర్, మస్కాపూర్ నామినేషన్ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సమయపాలన తప్పక పాటించాలని అన్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చిన వ్యక్తులకు ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేయాలని సూచించారు. అలాగే అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమద్ మండలంలోని పాత ఎల్లాపూర్ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన మడూరు విద్యార్థులు



**తొర్రూరు , నవంబర్ 27 (జనం సాక్షి) :** జిల్లా స్థాయి ఇన్స్పైర్ మనక్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన మండలంలోని నాంచారి మడూర్ జయంతి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంద వరుణ్ సందేశ్, బాలే నిహారికలు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. మహబూబాబాద్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన ఇన్స్పైర్ మనక్ పోటీల్లో 99 మంది పాల్గొనగా పదిమంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన పదిమంది విద్యార్థుల్లో నాంచారి మడూరు జయంతి కాలనీ ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు ఎంపికయ్యారు. స్మార్ట్ ఇరిగేషన్ సిస్టం అనే అంశంపై పాఠశాల విద్యార్థి వరుణ్ సందేశ్ ప్రాజెక్టు సమర్పించగా, ఉమెన్ సేఫ్టీ సిస్టం అనే అంశంపై బాలె నిహారిక ప్రాజెక్టు సమర్పించారు. వాటిని పరిశీలించిన అధికారులు రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు.ఈ రెండు ప్రాజెక్టులకు సైన్స్ టీచర్ అనుపమ గైడుగా వ్యవహరించారు.విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల హెచ్ఎం కొలుపుల వీరన్న ఆనందం వ్యక్తం చేశారు.

# విద్యార్థుల సేవా దృక్పథం అభినందనీయం



**నిర్మల్ బ్యూరో, నవంబర్27,(జనంసాక్షి)** పట్టణంలోని ఆదర్శ నగర్ వశిష్ట హైస్కూల్ విద్యార్థుల సేవా దృక్పథం అభినందనీయమని పాఠశాల డైరెక్టర్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు, గురువారం శ్రీ సాయి అనాథ వృద్దాశ్రమానికి విద్యార్థులు తమ వంతు సహాయంగా 18850రూ,, విరాళాలు సేకరించి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న తనం నుంచి సేవా దృక్పథంతో ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో మరింత సేవస్ఫూర్తి తో అనాదలకు,వికలాంగులకు, తోచిన సహాయం చేయాలని అన్నారు.అధిక విరాళాలు సేకరించిన విద్యార్థులకు మోడల్స్ ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాదవి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గోండుగూడలకు రాజ్యం కల్పించిన ఘనత కేసీఆర్‌కె దక్కింది

**నెరడిగొండ నవంబర్27(జనంసాక్షి)** గోండుగుడ గ్రామంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు.గురువారం రోజున మండలంలోని ఇజ్జార్ జిపి పరిధిలోని మారుమూల గోండుగూడ గ్రామాన్నికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు.ఎమ్మెల్యే కు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం గ్రామస్తులు మహిళలు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గూడలకు రాజ్యం కల్పించిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ జాధవ్ రమేష్ అనిల్ యాదవ్ భారత్ రవీందర్ గంగాసింగ్ నజీర్ రాహుల్ తదితరులు ఉన్నారు.



# బీసీ రిజర్వేషన్, హక్కులపై చర్చ

**బెల్లంపల్లి, నవంబర్ 27, (జనంసాక్షి) :** బీసీ రిజర్వేషన్లు, హక్కులపై గురువారం బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ మైదానంలో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు ఎర్ర సువర్ణ హాజరై బీసీ సమాజం ఎదురుకుంటున్న సమస్యలు, హక్కుల సాధనకు అవసరమైన చర్యలు, బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ, అమలు. బీసీ హక్కుల బలోపేతం. బీసీ హక్కుల చట్టబద్ధ రక్షణ. షెడ్యూల్ 9లో బీసీ హక్కుల చేర్పు అవసరం. బీసీల విద్య, ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలలో న్యాయమైన వాటా. బీసీ సంఘీభావం, యువజన భాగస్వామ్యం. కమిషన్ సిఫార్సుల అమలు చర్చించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం బీసీలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాజకీయ ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరాన్ని వివరించారు. బీసీ హక్కుల చట్టబద్ధ రక్షణ, షెడ్యూల్ 9 చేర్పు కోసం ఉద్యమం ముమ్మరం చేయాలని తీర్మానించారు. బీసీ యువతకు అవకాశాలు పెరగాలంటే ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు అక్కిరెడ్డి శంకర్, మద్దెల శ్రీనివాస్, గజ్జెల్లీ మోహన్, గ్యాని శంకర్, కొండపల్లి నర్సయ్య, మత్తమర్రి ఉమా మహేశ్వర్, కొలిపాక శ్రీనివాస్, కొట్టె వినయ్, తొంగల రాజేశం, బండి లక్ష్మణ్, రవి, బొర్ర ప్రసాద్, కస్తూరి సత్తన్న, కొండబాతని రామ్ మోహన్, లక్ష్మణ్, శివప్రియా, కాజ్జం రమేష్, పైడకుల రాజన్న పాల్గొన్నారు.

# మాట తప్పిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్తారు

**నిర్మల్ బ్యూరో, నవంబర్27, (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల ముందు పెద్ద పెద్ద హామీలు ఇచ్చిన



కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు బీసీలను మోసం చేస్తోందని బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దొంగచాటుగా జీఓ నెంబర్ 46 తీసుకువచ్చి కేవలం 22 శాతం రిజర్వేషన్‌తోనే ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమైందని, అందులో కూడా 17 శాతం మాత్రమే అమలు చేస్తున్నదని ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఆ హామీని మరిచి బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు. పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తుతో కాకుండా స్వతంత్రంగా జరగేవి, కాబట్టి ఈ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని కాంగ్రెస్ చెబుతుందంటే అది ఓటర్లను మోసం చేసే ప్రచారం మాత్రమేనని రాంనాథ్ విమర్శించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి నర్సారెడ్డి, జిల్లా కోశాధికారి అల్లం భాస్కర్, పట్టణ అధ్యక్షుడు ఆకుల కార్తీక్, ప్రధాన కార్యదర్శులు కొండరాజు, కొండాజీ శ్రావణ్, ఉపాధ్యక్షులు వడ్నాల రాజు, ప్రసాద్, సాత్విక్ రాజు పాల్గొన్నారు.

# హనుమకొండ కలెక్టరేట్‌లో మీడియాసెంటర్ ప్రారంభం



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 27 (జనం సాక్షి)** :గ్రామపంచాయతీ రెండో సాధారణ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మీడియా సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మీడియా సెంటర్లో చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి వివరాలను డిఆర్డిఓ మేన శ్రీను, ఇన్చార్జి డిపిఆర్ఓ అయూబ్ అలీని అడిగి తెలుసున్నారు. మీడియా సెంటర్లో ఎన్నికల నోటిఫికేషన్, ఎన్నికల సంఘం నియమ నిబంధనలు, జిల్లాలో మండలాల వారీగా మూడు విడతల్లో జరగనున్న గ్రామపంచాయతీల ఎన్నికల షెడ్యూల్ వివరాలు, ఓటర్ల వివరాలు, పోలింగ్ కేంద్రాల వివరాలను అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఉప్పరపల్లి విద్యార్థిని వర్షిత

**చెన్నారావుపేట, నవంబర్ 27(జనం సాక్షి):** హనుమకొండలోని ప్రాక్టీసింగ్ హైస్కూల్ లో నవంబర్ 16వ తేదీన వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి జూనియర్స్ ఖోఖోఎంపిక పోటీలలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వర్షిత అనే విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ గురువారం తెలిపారు. రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు మెదక్ జిల్లాలోని పటాన్ చెరువులో నవంబర్ 28వ తేదీ నుండి నవంబర్ 30 వరకు జరుగుతాయని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని వర్షితను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, మొగిలి, ఉదయ్ కుమార్, రామకృష్ణ, సతీష్, రమాదేవి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ

**చెన్నారావుపేట, నవంబర్ 27(జనం సాక్షి):** మండలంలోని ఖాదర్ పేట గ్రామానికి చెందిన దిడ్డి సంతోష్ గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతని కుటుంబాన్ని గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా 50కిలోల బియ్యాన్ని కూస రవికుమార్, ఎరుకల రాజ్ కుమార్ లు అందించారు. ఈ కార్యక్రమంలో చింతం మహేందర్, అనుమల కుమారస్వామి, పెండ్లి మల్లయ్య, కూస రాజయ్య, కుమారస్వామి, శ్రీను, రాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు షాక్

**ఆత్మకూరు, నవంబర్ 27 (జనంసాక్షి):** పసరగొండ గ్రామం కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు, యూత్ అధ్యక్షులు బండారి రాజేష్, బండారి నరేష్, బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త మంద రాజు ( బుచ్చి కొండయ్య) మేడిపల్లి బాబు పసరగొండ గ్రామ బిజెపి నాయకులు కొట్టే రమేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలోకి చేరడం జరిగింది. వారికి బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా: పగడాల కాళీ ప్రసాద్ రావు బీజేపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజకుమార్ జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీ రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ మంద రమేష్, మాజీ మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శిలు సూర చందర్, గండు ముఖేష్, పరుశురాం, గోగుల సమ్మి రెడ్డి, బీజేవైఎం నాయకులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ ఒలింపియాడ్ ఎడ్యుక్వెస్ట్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**కాసిపేట నవంబర్ 27( జనం సాక్షి ) :** కాసిపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా ఎల్టా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఆంగ్ల భాష ప్రపంచానికి, వ్యక్తిగత ఎదుగుదల, విజయానికి మరియు అంతిమ అభివృద్ధికి కిటికీ వంటిదని ఎల్టా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సి. బాబ్జి పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి, వారిలో భాషాభివృద్ధిని పెంపొందించడానికి మరియు ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారికి అవకాశాలు కల్పించడానికి ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఎల్టా ప్రతి సంవత్సరం వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగా, ఎల్టా బృందం జడ్పీహెచ్ఎస్ కాసిపేటలో మండల స్థాయి ఎల్టా ఎడ్యుక్వెస్ట్ మరియు ఇంగ్లీష్ ఒలింపియాడ్ పోటీలను గురువారం విజయవంతంగా నిర్వహించింది. ఈ పోటీలు విద్యార్థులలో ఆంగ్ల భాషపై ఉన్న ఆసక్తిని మరింత పెంచడంతో పాటు, వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి చక్కటి వేదికగా నిలిచాయని ఎల్టా బృందం అభిప్రాయపడింది. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో జూనియర్ కేటగిరీ లో ఏ. సాత్విక ధర్మారావుపేట్, బి వర్షిత మోడల్ స్కూల్, సీనియర్ కేటగిరీ లో ఎస్. అవంతిక కాసిపేట, జి. శ్రీవాస్తవ మోడల్ స్కూల్. ఎడ్యుక్వెస్ట్ లో జూనియర్ కేటగిరీ లో జి. వైష్ణవి దేవాపూర్, ఎన్. సుజిత్ కుమార్ మోడల్ స్కూల్, సీనియర్ కేటగిరీ లో సయ్యద్ ఈషా ముత్యంపల్లి, ఎస్. సంజన మోడల్ స్కూల్. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎల్టా బృందం శుభాకాంక్షలు తెలిపి, వారికి తదుపరి స్థాయి పోటీలకు సన్నద్ధం కావాలని సూచించింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో పాఠశాల ఇంచార్జి రమణ రెడ్డి, ఎల్టా మండల కన్వీనర్ డి. పుష్పలత, మరియు ఆంగ్ల ఉపాధ్యాయులు అరుణ కుమారి, వెంకటేశ్వర స్వామి, అనిత, నిర్మల, సరిత తదితరులు క్రియాశీలకంగా పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత




**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 27 (జనం సాక్షి)** :బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు, బాల్య వివాహ మక్త్ భారత్ వంద రోజుల క్యాంపెయిన్ లో భాగంగా గురువారం రోజున బాల్య వివాహాల నిర్మూలన, బాల్య వివాహ నిరోధక చట్టం - 2006 పై జిల్లా బాలల పరిరక్షణ విభాగం (మిషన్ వాత్సల్య) షేర్ స్వచ్ఛంద సంస్థ, చైల్డ్ హెల్ప్ లైన్ - 1098 సమన్వయంతో అవగాహన కార్యక్రమం న్యూ శాయంపేటలోని మెలిటా చారిటబుల్ ట్రస్ట్ ఆవరణలో బిషప్ రెవరెండ్ కే మార్టిన్ లూథర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా హాజరైన జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ముక్కు పచ్చలారని ఆడపిల్లలకు మూడు ముళ్ళతో భవిష్యత్ నాశనం చేయవద్దని, చదువు, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో రాణించుటకు కృషి చేయాలని, అందుకు తగినట్లుగా ప్రభుత్వం కస్తూర్బా గాంధి బాలికా విద్యాలయాలు, సంక్షేమ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసాయని వారు ఏ రంగమైతే కోరుకుంటారో ఆ రంగంలో అభివృద్ధి చెందుటకు తల్లి తండ్రులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పద్దెనిమిది సంవత్సరాల లోపు బాలికలకు వివాహం చేయడం బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం నేరమని, అందుకు సహకరించిన వారు చట్టం ప్రకారం శిక్షార్హులని అన్నారు. బిషప్ రెవరెండ్ కే మార్టిన్ లూథర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన కోసం స్థానిక ప్రీస్ట్ లతో అనేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాలలోని ప్రీస్ట్ లు, ఇవాంజెలిస్టుల సహరంతో బాల్య వివాహ నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని, అయితే వయసు ధృవీకరణకు చాలా మంది ఆధారు కార్డు తీసుకువస్తే నిరాకరించి, పుట్టిన తేది సర్టిఫికెట్ మాత్రం సంబంధిత జనన మరణ అధికారి, లేదా సంబంధిత పాఠశాల హెడ్ మాస్టర్ ఇచ్చిన వాటిని మాత్రమే పరిగణలోకి తీసుకొని వివాహాలు చేస్తున్నామని అన్నారు. షేర్ స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ టి శిరీష మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, పురోహితులు, పాస్టర్లు, ఖాజిలు మత పెద్దలతో కలిసి బాల్య వివాహాల నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో హనుమకొండ షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బి జ్ఞానేశ్వరి, బి జమున,ఈ చామంతి, బి జగన్ మరియు స్థానిక వివిధ ప్రాంతాల ప్రీస్ట్ లు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా ప్రారంభమైన పోతన జయంతి వేడుకలు



**వరంగల్ బ్యూరో (జనం సాక్షి) :** ఏవీ వీ జూనియర్ కళాశాలలో భక్తిశ్రద్ధలతో పోతన జయంతి వేడుకలు జరిగినవి సభా అధ్యక్షత వహించిన జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బుజేందర్రెడ్డి విద్యార్థులలో చిన్నతనము నుండి భక్తి జ్ఞానమును పెంపొందించి సమాజంలో ఉన్నత స్థానంలో నిలబడుటకు గత 60 సంవత్సరాల నుండి ఈ పోతన జయంతి వేడుకలు నిర్వహిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడుతున్నామ న్నారు ఈ కార్యక్రమంలోపాలకవర్గ సభ్యులు ఆచార్య ఎస్ ఎస్ వి ఎన్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేసిపోతన కవితా వైభవమును వీనులవిందుగా వివరించారు ఆ మహానుభావుడు ఇక్కడ జన్మించడం ఓరుగల్లు వాసుల అదృష్టమని సంసారం అనే సముద్రము నుండి ఎలా బయటపడాలో అట్లాగే శ్రమ దమాది గుణములకు దూరంగా ఉండి చక్కటి జీవితాన్ని గడపడానికి పోతన రచించిన భాగవతంజీవితం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విచ్చేసినసనాతన ధర్మం యొక్క విలువలను పోతన భాగవతం మనకు చక్కగా అందజేస్తున్నదని అహంకారం ప్రదర్శించే వారిని ఏ దేవతలు కూడా రక్షించలేరని దక్షయజ్ఞం ద్వారా పోతన నిరూపించాడని తెలుగువారి అందరి హృదయాలలో నిలిచిన భక్తకవిగా పోతన చిర కీర్తిని సంపాదించుకున్నాడన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ సత్యనారాయణ పోతన జయంతి వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. పోతన జయంతి ప్రాశస్యమును తెలియజేస్తూ తెలుగు అధ్యాపకులు గందె శ్రీనివాస్ పోతన జయంతికి సంబంధించి ముందుగానే మన త్రినాగరిలోని 68 పాఠశాలల నుండి 1600 మంది విద్యార్థులు పోతన భాగవత పద్య పటన పోటీలలో పాల్గొని తరించారని పోతన భాగవతం విద్యార్థుల జీవితాలను ఎంతగానో తీర్చిదిద్దుతుందని బాల్యంలోనే భక్తిరస ప్రధానమైన పోతన భాగవత పద్యాలు విద్యార్థుల నాలుకల మీద నిలవడం మనందరి అదృష్టం అన్నారుఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి మరియు కరస్పాండెంట్ డాక్టర్ చందా విజయ్ కుమార్ శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్ పాలకవర్గ సభ్యులు బ బరుపాటి గోపి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు, పుర ప్రముఖులు అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థి బృందము పాల్గొని విజయవంతం చేశారు. ఇటీవల జరిగిన భాగవత పద్య పటన వ్యాసరచన వక్తృత్వ పోటీలలో విజేతలైన వివిధ పాఠశాలల కళాశాలల విద్యార్థులకు ముఖ్య అతిథి చేత బహుమతి ప్రధానం చేశారు.